# పాతాళభైరవి నాయికకి రేఖ ఇంటికి భిక్షానికి వచ్చే దుర్గతి పట్టింది!

పద్మాలయ సంస్థ 'పాతాళభైరవి' చిత్రాన్ని హిందీలో నిర్మించడానికి ముందు - విజయా వారే దీన్ని హిందీలో పునర్నిర్మించ డానికి నిశ్చయించి, జితేంద్ర, రేఖల కోసం మద్రాసులో ఆ చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఆ సినిమా చూసి రేఖ ఇంటికి తిరిగొచ్చే సరికి ఆమె తల్లి పుష్పవల్లి దీనావస్థలో వున్న ఒక వృద్ధనారికి ఒక చీరతో పాటు వంద రూపాయల నోటు ఇచ్చి సాగనంపు తోంది అప్పుడు తల్లితో రేఖ "పాతాళభైరవి సినిమా చాలా బాగా ఉందమ్మా. ముఖ్యంగా ఆ హీరోయిన్ ఎంత లవ్‌లీగా ఉందో, ఎంత నేచురల్‌గా యాక్ట్ చేసిందో, ఎవరమ్మా ఆమె?" అని అడిగింది. పుష్పవల్లి వెంటనే జవాబివ్వ లేకపోయింది. "ఏమిటమ్మా మాట్లాడవ్?" అంది రేఖ. అప్పుడు నేనిచ్చిన చీర, వంద రూపాయల నోటు తీసుకెళ్లిందే ఒక ముసలామె, ఆమే ఆ చిత్రంలో హీరోయిన్ – పేరు మాలతి; ఇప్పుడె లాంటి స్థితిలో వుందో చూశావా? పాపం, అంది. ఏమిటమ్మా నువ్వు చెప్పేది, ఇందాక వెళ్లినామేనా ఆ హీరోయిన్? వంద రూపాయలే ఇచ్చావేం? వెయ్యి రూపాయలైనా ఇచ్చి పంప కూడదూ? అంటూ రేఖ బాల్కనీ వద్దకు వెళ్లి, అటు ఇటు చూసింది. కాని మాలతి కనిపించ లేదు. ఆ తర్వాత కొన్ని రోజులకు మాలతి హైదరాబాద్‌లో ఒక థియేటర్ గోడ గాలివానకు కూలిపోగా ప్రమాదవశాత్తు దాని క్రిందపడి మరణించింది.

## దీపాళికి "బాంబే దాదా"

భాగ్యరాజా, సాయికుమార్, నగ్మా, సత్యప్రకాష్ నటించిన "బాంబే దాదా" చిత్రం దీపావళి విడుదల. మాటలు ఘంటసాల రత్నకుమార్, పాటలు వెన్నెలకంటి, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం కె. భాగ్యరాజా.

## పెళ్లికళ వచ్చేసిందే బాల

ప్రేమిస్తే పెళ్లవుతుందా అని తలపోస్తారు మా చిత్రంలో కంప్యూటర్ సైన్స్ స్టూడెంట్స్ అయిన హీరో, హీరోయిన్‌లు. దీపావళికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అన్నారు నిర్మాత కె. జయరామ్. ఈయన యు. శంకర్ దర్శకత్వంలో నిర్మించిన 'పెళ్లికళ వచ్చేసిందే బాల' చిత్రంలో అబ్బాస్, సిమ్రాన్, కవిత, కల్పన, మణివణ్ణన్, నాగేష్, చిన్ని జయంత్ పాత్రధారులు. సంభాషణలు వెన్నెలకంటి, సంగీతం శిల్పి.

## మాఫియా లీడర్

మన దేశంలోకి పెద్ద ఎత్తున మాదక పదార్థాలు దిగుమతి చేసుకొని, కోట్లు ఆర్జిస్తున్న బడా వ్యాపారవేత్తలు, రాజకీయ వేత్తల గుట్టురట్టు చేసి న్యాయస్థానం ముందు నిలిపింది యువశక్తి. ఘరానా మనుషుల చీకటి బతుకులను బయటపెట్టే చిత్రం, అన్నారు మోహన్‌లాల్. ఈయన దర్శకత్వం వహించిన మలయాళ చిత్రానికి తెలుగు పరివర్తన "మాఫియా లీడర్". ఇందులో సురేష్‌గోపి, రామిరెడ్డి, కెప్టెన్ రాజు, గీత, చిత్ర, పల్లవి, సాధన నటించారు. మాటలు వసంత కుమార్, సంగీతం ఎస్పి వెంకటేశ్.



ఒన్‌మ్యాన్ ఆర్మీ చిత్రంలో సుమన్‌తో రక్షా, కస్తూరి.

# ఎస్వీ కృష్ణారెడ్డి పైత్యం భరించలేనంతగా ప్రకోపించి ప్రేక్షకులలో వికారం ప్రేరేపించిన

# ఉగాది

చిత్రసమీక్ష
***
గ్రిద్దలూరు గోపాలరావు

కథకుడిగా, స్క్రీన్‌ప్లే రచయితగా, సంగీత దర్శకుడిగా, చిత్ర దర్శకుడిగా ఎస్వి. కృష్ణారెడ్డి ఇంత వరకు తన ప్రజ్ఞా పాటవాలతో సంచలన విజయాలు సాధించాడు. ఎల్లకాలం తెరమరుగున ఉండటం ఆయనకు నచ్చినట్లు లేదు. తెరమీదికి వచ్చి తన వీరోచితాన్ని నిరూపించాలన్న తాపత్రయం వల్ల కాబోలు కె. అచ్చిరెడ్డి నిర్మించిన 'ఉగాది' చిత్రంలో తనను తానే హీరోగా పరిచయం చేసుకున్నాడు.

తన సినీ జీవితంలో తాను బహుముఖ ప్రజ్ఞ ప్రదర్శించి రాణింపుకు వచ్చినట్టే, ఉగాది చిత్రంలో తాను పోషించిన పాత్రను కూడా బహుముఖ ప్రజ్ఞాశాలిగా తీర్చిదిద్దాలన్న ప్రయత్నం చేశాడు. ఈ హీరో ఒక ఎప్రెంటిస్ లాయర్. అతనికి చాలా పనులు చేయడం వచ్చు; అతను గాయకుడు, డ్యాన్సర్, ఫైటర్, ఎలక్ట్రికల్ పరికరాలు రిపేరు చేసే మెకానిక్, మంచి మిత్రుడు. అంతకు మించి మంచి ప్రేమికుడు మానవత్వం ఉన్న మనిషి.

అన్ని లక్షణాలతో తీర్చిన హీరో పాత్ర ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుందని, ఆ పాత్రను పోషించి తాను ప్రేక్షకుల హృదయాల్లో పదిలంగా నిలచిపోవచ్చని కృష్ణారెడ్డి ఊహించి నట్టుంది. కాని అవి ఓవర్ డోస్ కావటం వల్ల చివరికి ఆ పాత్ర ఎబ్బెట్టుగా తయారైంది. ఆ పాత్రలోని నానా గుణగణాలను సన్నివేశాల పరంగా కృష్ణారెడ్డి ప్రదర్శించలేక పోవటం వల్ల ఆ పాత్ర ఆకట్టుకోలేక పోయింది. కృష్ణారెడ్డి నటన కృత్రిమంగా తోచింది.

కొరవ 11 పేజీలో

# ఎమ్మెస్‌రెడ్డి కొత్తచిత్రం ప్రారంభం!

మల్లెమాల సుందర రామిరెడ్డి సమర్పణలో ఆయన తనయుడు శ్యాంప్రసాద్ రెడ్డి నిర్మించే చిత్రం నవంబర్ 1వ తేదీన ప్రారంభ మవుతుంది. అశ్వనీదత్ డిసెంబర్‌లో మొదలెట్టే చిత్రానికి గుణశేఖర్ దర్శకుడు.

## సూపర్ అమ్మ

అమల నటన అందర్నీ ఆకట్టు కుంటుంది, అన్నారు శక్తి కణ్ణన్. ఈయన తమిళంలో దర్శకత్వం వహించిన చిత్రం తెలుగులో, "సూపర్ అమ్మ"గా డబ్ చేయబడు తోంది. రఘు, అమల, సుజాత, సెంథిల్, కోవై సరళ పాత్రధారులు. సంగీతం ఎంఎస్ విశ్వనాథన్.

## నమోదు చేయబడిన చిత్రాల పేర్లు

ఎస్ఆర్ఎస్ ఆర్ట్ మూవీస్ 'జెండా'. జ్యోతి మూవీ మేకర్స్ 'పృథ్వీ', ఓం సాయి తేజస్వినీ ఫిలమ్స్ 'తీవ్రవాది', శ్రావణి చిత్ర 'కత్తి రాందాసు', కృష్ణతేజ ఫిలిమ్స్ 'సెకండ్ హాండ్', శబ్దాలయ 'మన్నెం వీరులు', తిరుమల ప్రొడక్షన్స్ 'నల్లదొరలు', అంజనా మూవీ క్రియేషన్స్ 'మిస్టర్ రాజా', అనూరాధ ఫిలిమ్స్ డివిజన్ 'లవ్

కొరవ 11 పేజీలో




ద్వితీయ వర్ధంతి

మా అభివృద్ధికి కారకులు, మా ఆశాజ్యోతి

డి.సి. రామిరెడ్డి గారు

భగవత్సన్నిధికేగి 28.10.97 తేదికి రెండు సంవత్సరాలు నిండినవి.

వారి పవిత్రాత్మకు శాంతిని ప్రసాదించాలని

భగవంతుని ప్రార్థిస్తూ, శోకతప్త హృదయాలతో...

## నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

ఏ మార్కెటింగ్ అధికారిలోనూ కన్పించడం లేదు. వ్యాపారుల లాడీయిజానికి ప్రజలకంటే మార్కెటింగ్ అధికారులే ఎక్కువ భయపడు తున్నట్లుంది. తూనికలు, కొలతల శాఖాధి కారులకు కూడా ఈ మార్కెట్ వైపు రావాలంటేనే భయం. అధికారం చేతిలో వుండి ప్రజలకు, రైతులకు న్యాయం చేయలేని మార్కెటింగ్ శాఖాధికారులు తమ కార్యాలయాన్ని ఖాళీచేసి, ఎవరికైనా బాడుగలకు ఇచ్చేస్తే మంచి బాడుగతో పాటు, ఆ శాఖ పరువూ నిలబడుతుంది.

పరిశుభ్రత విషయంలోనూ ఎవరికీ శ్రద్ధ లేదు. కుళ్లిన కూరగాయలు, చెత్తాచెదారం సక్రమంగా తొలగించక పోవడంతో మార్కెట్ గలీజుగా కన్పడుతుంది. కోనేటిలో ఆ మురుగు చేరి కంపుకొడుతున్నది. ఇంకొక ప్రక్క - కోనేటి వద్దున, రోడ్డు ప్రక్కన వంద మందికి పైగా చిల్లర వ్యాపారులు అంగళ్లు తెరిచేశారు. పందులు పొర్లాడే స్థలం అది. మలమూత్రాలతో గలీజుగా వుంటుంది. అక్కడ నేలమీదనే కూరలు పెట్టి అమ్మడం ఎంత దుర్మార్గం? మార్కెట్ లోపల స్థలం చాలకుంటే, కోనేటి లోపల గదులు కట్టించి ఇవ్వవచ్చు; లేదా మరొక వసతి చూపించవచ్చు. అంతే తప్ప, మురుగు దొడ్డి వంట ప్రదేశంలో కూరల వ్యాపారం అనుమతించడం ఘోరమైన విషయం. రోడ్లో పోయే వాహనాల దుమ్మంతా వాటిపైనే! మునిసిపాలిటీలో అయినా చొరవచూపి, ఈ అంగళ్లను తొలగించ కూడదా?

### నీతిగీత దాటనంటున్న సోమిరెడ్డి!

గనులశాఖల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి జిల్లా తెలుగు దేశం పార్టీ సమావేశంలో పాల్గొనేందుకు 19 తేది నెల్లూరు వచ్చారు. సమావేశ మయ్యాక విలేఖరులను పిలిచి కాంగ్రెస్ నాయకులపై విరుచుక పడడంతో పాటు, తాను నీతి పరుడినని చెప్పుకొన్నా రాయన. రాజకీయాల్లో ఉన్నంత కాలం నిజాయితీగానే వుంటాను. అవినీతికి పాల్పడాల్సిన పరిస్థితే వస్తే రాజకీయాల నుంచి తప్పుకొని వ్యవసాయమో, వ్యాపారమో చేసుకొంటాను తప్ప, అవినీతికి పాల్పడి, అక్రమార్జన చేస్తే చేయనన్నా రాయన. కాంగ్రెస్ నాయకులందరూ హీన చరిత్రులు; వారి అవినీతి జాబితాలో నన్ను కూడా చేర్చుకోవాలని తెగ ఆరాట పడుతున్నారు. కలలో కూడా వారి కోరిక నెరవేరదని నొక్కి చెప్పారు. రాజకీయాలను మా మామ శ్రీనివాసులు రెడ్డి, తండ్రి రాజగోపాల రెడ్డి గార్ల దగ్గర నేర్చుకొన్నాను, వాళ్లు అవినీతి పాఠాలు చెప్పలేదు అన్నారాయన. రాజకీయాల్లో చేరాక తన ఆస్తి సగానికి తరిగి పోయిందని చెప్పాడు మంత్రి. జిల్లాలో అభివృద్ధి పనులైన సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టులు తెలుగు దేశం హయాంలో పూర్తయ్యాయని చెబుతూ కృష్ణపట్నం, రాజర్లపాడు భూముల విషయంలో తాను స్వయంగా కల్పించుకొని రైతులకు న్యాయం చేసినట్లు తెలిపారు.

### అర్థం, పర్థంలేని ఆరోపణలు!

గనులశాఖల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి అర్థం పర్థంలేని ఆరోపణలు చేయడం ఆయన స్థాయికి తగ్గట్టుగా లేదని పిసిసి అధ్యక్షుడు సివి శేషారెడ్డి విమర్శించారు. 21 తేది ఇందిరా భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ పదవీ గర్వంతో కొంత మంది కాంగ్రెస్ నాయకుల అంతు చూస్తానని ప్రకటించడం బాగోలేదు; ఈ పద్ధతి మార్చుకోవాలాయన; కండ్లేరు పూడిక తీత అంటూ అంచనాలు తయారుచేయించి, అత్యధిక ధరకు రాపూరు ప్రసాద్ నాయుడు అనే కాంట్రాక్టర్‌కు పనులు మంజూరు చేయించారు. కండేరు వాగు రివిట్‌మెంట్ పనులను 3.50 కోట్లకు రివైట్ చేసి పి.కె. రామయ్య అనే వ్యక్తికి ధారాదత్తం చేయించారని ఆరోపించాడు సివి. శేషారెడ్డి. ఈ సమావేశంలో చేవూరు దేవకుమార్‌రెడ్డి, సునీల్‌కుమార్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

### ఆక్రమణల తొలగింపుపై నివేదిక అడిగిన కలెక్టర్

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ఆక్రమణల తొలగింపులను ఆర్డీఓలు, ఆర్ అండ్ బి ఇఇ స్వయంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖాధికారులతో 21 తేది తన ఛాంబర్‌లో కలెక్టర్ సమావేశ మయ్యారు. ఆక్రమణల తొలగింపు అన్నిచోట్లా ఒకే రకంగా జరిగిందా లేదా అన్న విషయాన్ని అధికారుల పరిశీలనానంతరం, తనకొక నివేదిక సమర్పించాలని కోరారు. నీటి వినియోగ దారుల సంఘాలకు విడుదలైన నిధులను ఆయా మండలాల పరిధిలోని సంఘ అధ్యక్షులకు చెక్కు రూపేణా ఒఎస్‌డిలు పంపిణీ చేయాలన్నారు. వీటికి సంబంధించిన లెక్కల రిజిష్టర్లు, రికార్డులు తయారు చేసేందుకు తగిన సూచనలను ఇవ్వాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టనున్న కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స, రైతు సదస్సులకు ప్రజలు హాజరయ్యేలా చూడాలన్నారు.

### రెడ్‌క్రాస్ సమావేశం

రెడ్‌క్రాస్ జిల్లా కార్యవర్గ సమావేశం 18 తేది సంస్థ కార్యాలయంలో జరిగింది. ఇటీవల ఢాకాలో జరిగిన రెడ్‌క్రాస్ దక్షిణాసియా దేశాల స్థాయి సమావేశంలో పాల్గొని వచ్చిన సంస్థ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎవి సుబ్రహ్మణ్యం అక్కడి విశేషాలను సభ్యులకు తెలియ జేశారు. ప్రాణాంతక వ్యాధి హెపటైటిస్–బి నిరోధానికి వాడే టీకాను సంస్థ లాభ నష్టాల ప్రమేయం లేకుండా ప్రజలకు న్యాయమైన ధరలో అందుబాటులో వుంచాలని తీర్మానించారు. దీని కోసం నెల్లూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 45 వేల రూపాయల మూల నిధిని కూడా సమకూర్చినట్లు డాక్టర్ అశోక్ చెప్పారు. నెలాఖరులోగా రెడ్‌క్రాస్ సంస్థ యువజన విభాగాన్ని ప్రారంభించాలని కార్యవర్గం సంకల్పించింది. నేత్రదానం చేయను ఆసక్తి వుండేవారు తమ పేర్లను సంస్థ కార్యాలయంలో నమోదు చేసుకొనే ఏర్పాటు చేశారు.

### ఏనోట విన్నా

మొదటి పేజీ కొరవ

కాంగ్రెస్ నాయకులంతా హాజరవుతారు. విజయవాడ పార్లమెంటు సభ్యుడు పర్వతనేని ఉపేంద్ర, ఎమ్మెల్యే దేవినేని నెహ్రూ విజయవాడ సభ ఏర్పాట్లకు సూత్రధారులు. ఆంధ్రప్రదేశ్ నదీబోర్డులో కృష్ణాతీరంలో ఏర్పాటుకానున్న ఈ సభకు లక్షలాది జనం హాజరుకాగలరని అంచనా వేస్తున్నారు. తమ విభేదాల్ని పక్కకుపెట్టి ముచ్చటగా జరుపుకుంటున్న మూడో సమైక్యత సభ కృష్ణాతీరంలో కలకలం పుట్టించేదిగా తీర్చి దిద్దేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కాగా కోట్లవారు కూడా ఇటువంటి సభల్ని కర్నూలు, అనంతపూర్‌లలో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. బహుశా డిసెంబర్, జనవరి నెలల్లో కోట్లవారి సభలు జరగవచ్చు. ఈ సభల స్ఫూర్తితో వివిధ జిల్లాల్లో సభలు ఏర్పాటు చేసేందుకు ఆయా జిల్లాల కాంగ్రెస్ పార్టీ శాఖలు ఉత్సాహాన్ని చూపుతున్నాయి. వచ్చే ఆరునెలల్లో రాష్ట్ర కాంగ్రెస్ చైతన్యమై తెలుగుదేశం ప్రభుత్వానికి ధీటైన సవాలు విసిరే స్థాయికి చేరుకునే అవకాశముంది. కాంగ్రెస్ పెద్దలంతా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవటం అంత కష్టమైన పనికాదు.


కృతజ్ఞతాంజలులు...

భారతదేశంలో ప్రఖ్యాతి గాంచిన హ్యాండ్ ప్రింట్ చీరల ప్రత్యేక వస్త్రాలయం

KALANJALI SAREES

Exclusive Cotton Handprinted Sarees

No.10, Thyagaraya Road, Vairam Complex,
Opp. Nagesh Theatre, T. Nagar, Madras - 600 017
Phones: 8280777 (S); 8256222 (R)

9 వసంతాలు పూర్తిచేసుకొని 10వ వసంతంలో అడుగిడుతూ, అత్యాధునికంగా తయారై మీ రాకకై ఎదురు చూస్తున్నది.

మీ ప్రోత్సాహం మా అభివృద్ధికి సోపానం, అందుకు మీ అందరికీ మా అభివందనం. ఈ శుభ సందర్భంలో మా మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఖాతాదారులకు మా హార్దిక కృతజ్ఞతలు అందజేస్తున్నాము.

పండుగలకు – శుభకార్యాలకు – మీ కంటికి ఇంపైన రంగులు – మీ ఒంటికి ఒప్పే డిజైనులు – మీరు నచ్చేవి – మిమ్మల్ని మెప్పించేవి – ప్రత్యేకంగా తయారైన చీరలకు విచ్చేయండి

కళాంజలి శారీస్
నెం.10, వైరామ్స్ కాంప్లెక్స్, నాగేష్ థియేటర్ ఎదురుగా, టి. నగర్, చెన్నై